క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోదావరిఖనిటౌన్: స్థానిక లక్ష్మీనగర్ ఫీడర్ పరిధి శివాజీనగర్, మేదరిబస్తీ, కళ్యాణ్‌నగర్, తిరుమలనగర్, ఊర్వశి థియేటర్ పరిధిలోని ఏరియాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు గోదావరిఖని విద్యుత్ శాఖ తూర్పు డివిజన్ ఏఈ జమీల్ పాష తెలిపారు.

నేడు రైతు చట్టాలపై సదస్సు

ఓదెల: ఓదెలలోని రైతు వేదికలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రైతు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి భాస్కర్ తెలిపారు. జిల్లా జడ్జి, న్యాయ అధికారులు, జిల్లా వ్యవసాయాధికారులు హాజరౌతారన్నారు.

భూ భారతిలో 107 దరఖాస్తులు

కమాన్‌పూర్: గుండారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో భూసమస్యలపై 107 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 174లో భూసమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు పెద్దాపూర్‌లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ స్వర్ణ నిర్వహించారు. పెద్దాపూర్‌లో 184, జూలపల్లిలో 40 దరఖాస్తులు భూసమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి వచ్చాయి. డీటీ అనిల్‌కుమార్, ఆర్‌ఐ భవానీప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

ఓదెల: మండలంలోని 22 గ్రామాల్లో ఈనెల 3 నుంచి గురువారం వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో 1,267 దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ ధీరజ్‌కుమార్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ సతీశ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కూనారం గ్రామంలో సర్వే నంబరు 800 నుంచి 854/6 వరకు పట్టా భూములు ఫారెస్టు భూములుగా తప్పుగా నమోదైందని, సరిదిద్ది తమకు న్యాయం చేయాలంటూ గ్రామానికి చెందిన బాధిత రైతులు తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావుకు మొర పెట్టుకున్నారు. గురువారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్‌కు వినతిపత్రమిచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ చైర్మన్ కొట్టె సమ్మయ్య, మాజీ ఎంపీపీలు సంపత్‌యాదవ్, కొట్టె సుజాత రవి, మాజీ సర్పంచ్ విజయ మొగిలి, మాజీ ఎంపీటీసీ రాజేశ్వరి,, డైరెక్టర్ కొమ్ము గట్టయ్య, రైతులు పాల్గొన్నారు.

వర్షం.. అన్నదాత హర్షం

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. పత్తి వేసే రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదిహేను రోజుల నుంచి వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షం ఊరటనిచ్చింది. పత్తి విత్తనాలు పెట్టేందుకు దుక్కులు సిద్ధం చేయగా.. వర్షాలు పడకపోవడంతో విత్తనాలు వేయలేకపోయారు. గురువారం కురిసిన వర్షంతో పత్తి విత్తనాలు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



మెడికల్ క్యాంపు పరిశీలిస్తున్న ఏసీపీ రమేశ్, సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గోదావరిఖని ఏసీపీ రమేశ్ సూచించారు. గురువారం 13వ డివిజన్ విఠల్‌నగర్‌లో వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. బీపీ, షుగర్, హెచ్‌బీ, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రోహిణి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన క్యాంపునకు మంచి స్పందన లభించింది. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమేశ్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు

సుల్తానాబాద్‌రూరల్: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు అన్నారు. కాట్నపల్లిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో పీహెచ్‌సీ గర్రెపల్లి వైద్యుడు ఉదయ్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఎంపీవో సమ్మిరెడ్డి ఉన్నారు.

అనుమతి లేకుండా అమ్మితే చర్యలు

మంథని: అనుమతి లేకుండా ఎరువులు, విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏడీఏ అంజని హెచ్చరించారు. గురువారం మంథనిలో పలు ఫర్టిలైజర్ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేసింది. నకిలీ విత్తనాలు లేకుండా చూడాలన్నారు. రైతులకు రశీదులివ్వాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి దాసరి నవ్య, ఎస్సై రమేశ్ తదితరులున్నారు.



జ్యోతినగర్: విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న హెచ్‌ఎం జయరాజ్, ఉపాధ్యాయులు



కమాన్‌పూర్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ఎంఈవో విజయ్‌కుమార్



ఎలిగేడులో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న ఉపాధ్యాయులు

బడి గంట మోగింది..

జ్యోతినగర్: ఆటలు అయిపోయాయి. ఇక పాఠాలు నేర్చుకోవాలని విద్యార్థులు పాఠశాలలకు వెళ్లారు. గురువారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో తొలిరోజు విద్యార్థులు బడికి పరుగులు తీశారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని జెడ్పీ హైస్కూల్‌కు విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు చేరుకోగా.. హెచ్‌ఎం జయరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలు అందించి స్వాగతించారు. కొంతమంది సాయిబాబా గుడికి వెళ్లి పూజలు చేశారు.

కమాన్‌పూర్: పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు ఎంఈవో విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పూలు, చాక్లెట్లు అందించి స్వాగతం పలికారు.

ఎలిగేడు: మండలంలోని 12 గ్రామాల్లో పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. 3 జెడ్పీహెచ్‌ఎస్ , 4 ప్రాథమికోన్నత, 10 ప్రాథమిక పాఠశాలల్లో 600 మందికి పైగా విద్యార్థులుండగా.. మొదటి రోజు 100 మంది వరకు హాజరైనట్లు ఎంఈవో నరేంద్రచారి తెలిపారు.

జూలపల్లి: ఐదు రోజులుగా బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పేందుకు నిర్వహించిన బడిబాట కార్యక్రమంతో మంచి ఫలితాలు వచ్చినట్లు ఎంఈవో సరస్వతి అన్నారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక గాంధీపార్కు ప్రభుత్వ ఎంపీపీఎస్ విద్యార్థులకు గురువులు పూలు చేతికిచ్చి స్వాగతం పలికి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయుడు కాల్వ రాంబాబు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం, పాలకుర్తి ఎంఈవో విమల విద్యార్థులపై పూలు చల్లుతూ ఆహ్వానించారు.

మంథని రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఆరెంద, వెంకటాపూర్, భట్టుపల్లి, అడవిసోమన్‌పల్లితోపాటు పలు పాఠశాలల్లో అందజేశారు.



విద్యార్థులకు పూలిచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

పూలతో విద్యార్థులకు స్వాగతం

యైటింక్లయిన్‌కాలనీ: గురువారం ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక నరిసింహపురం ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హెచ్‌ఎం స్వర్ణ ఉపాధ్యాయులతో కలిసి పువ్వులు అందించి స్వాగతం పలికారు. స్కూల్ యూనిఫాంతోపాటు నోట్ పుస్తకాలు అందజేశారు. రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్ ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పుష్పాలతో స్వాగతం చెప్పి యూనిఫాం, నోట్ పుస్తకాలు అందజేశారు. 10వతరగతిలో ఉన్న ముగ్గురు విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు హాజరు కాగా.. ఉపాధ్యాయుడు చంద్రయ్య వారికి మొదటి రోజు డిజిటల్ పాఠాలను బోధించారు.

సంతోషంగా ఉంది



వేసవి సెలవుల తర్వాత పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉంది. మా పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలను అర్థమయ్యే పద్ధతిలో బోధిస్తారు.

– ఐశ్వర్య, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, నరిసింహపురం

పాఠశాలకు రావడం ఇష్టం



వేసవి సెలవుల తర్వాత పాఠశాలకు రావడంతోనే మాకు స్కూల్ యూనిఫాం, నోట్ పుస్తకాలివ్వడం చాలా సంతోషంగా ఉంది. మా పాఠశాలకు రావడమంటే నాకు చాలా ఇష్టం.

– అమూల్య, 10వతరగతి విద్యార్థిని, నరిసింహపురం

యథేచ్ఛగా భూకబ్జాలు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని టెక్స్‌టైల్ భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతుండడంతో బర్మా, శ్రీలంక, కాందీశీకుల సంఘం ప్రతినిధి జమ్ముల రామారావు ఇప్పటికే టెక్స్‌టైల్ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గురువారం స్థానికేతర వ్యక్తి సర్వే నెం.276లో ఖాళీగా ఉన్న వీవింగ్ సొసైటీ స్థలం ఆక్రమించి యథేచ్ఛగా గుంజలతో పందిరి వేసి గుడిసె నిర్మాణం చేపడుతున్నాడు. ఇప్పటికే కోదండ రామాలయం వెనక ఖాళీ స్థలంలోనే భారీగా ఆక్రమణలు చోటుచేసుకోగా.. స్థానికేతర భూకబ్జాదారులు సైతం అంతర్గాం టెక్స్‌టైల్ భూములపై పడడం బాధాకరంగా ఉందని సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు విమానశ్రయం ఏర్పాటుతోపాటు బర్మా, శ్రీలంక, కాందీశీకుల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ చూపిస్తుండగా.. ఆక్రమణల్లో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదంటూ ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకటన చేశారు. మూడు దశాబ్దాలైనా తమ సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా.. తమ వీవింగ్ సొసైటీకి చెందిన భూముల్లో స్థానికేతరులు కబ్జాలకు పాల్పడడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత టెక్స్‌టైల్ అధికారులు మొద్దు నిద్ర వీడి ఆక్రమణలపై దృష్టి సారించాలని, ప్రస్తుతం కొనసాగుతున్న ఆక్రమణలపై సత్వరమే స్పందించి ఆక్రమణదారుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సంఘం ప్రతినిధి రామారావు కోరారు.



టెక్స్‌టైల్ భూమిలో గుడిసె నిర్మాణం

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి

పాలకుర్తి: ఏక పంట విధానానికి రైతులు స్వస్తి పలికి లాభదాయకమైన ఆయిల్‌పామ్ పంట సాగుపై దృష్టి సారించాలని రామగుండం ఉద్యానవన అధికారి జ్యోతి కోరారు. గురువారం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. మెగా ప్లాంటేషన్‌లో భాగంగా జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను 2,500 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని సూచించారు. ఒక ఎకరానికి 57 మొక్కలు అవసరమవుతాయన్నారు. ఎకరానికి రూ.4,700 చొప్పున ప్రభుత్వం రాయితీ కూడా అందిస్తోందని అన్నారు. ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఆయిల్‌పామ్ మొక్క నాటుతున్న అధికారులు

ముగిసిన శిక్షణ

రామగుండం: ఇందిరా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ సదస్సు గురువారం ముగిసింది. డీపీఎం రవి మాట్లాడుతూ.. మహిళలు పొదుపు సంఘాల్లో బాధ్యతతో వ్యవహరిస్తూ ఆర్థికపరమైన పొదుపు చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సంది నర్సమ్మ, సీసీలు భిక్షపతి, సుజాత, నిర్మల, గ్రామ సంఘాల ఓబీలు, పదాధికారులు హాజరయ్యారు.

పాలకుర్తి: మండలంలోని పదాధికారులకు శిక్షణ ఇచ్చారు. బసంత్‌నగర్‌లో శ్రీజనని మండల సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పదాధికారుల శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ నవీన్ పాల్గొన్నారు. విధులు, బాధ్యతలు, గ్రామ సంఘం నిర్వహణ, అందించే సేవలు సభ్యులకు వివరించారు. రవీందర్‌రావు, భారతి, రవి, చైతన్య స్నేహ, సదానందం పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన పదాధికారుల బృందం

జూనియర్ కళాశాల భవనం నిర్మించాలి

సుల్తానాబాద్: పెద్దపల్లిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనం వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పనకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సుమారు 500 మంది వరకు విద్యార్థినులు వచ్చి విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. తమ్మనవేని అభిరామ్, శశాంక్, సాయి, గణేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ధర్మారం: బంజేరుపల్లి తండాబి, నందిమేడారం గ్రామాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. తండాబిలో రెండు బోరుబావులు, నందిమేడారంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.30లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాల పనులను ప్రారంభించారు.

అంగన్‌వాడీ బడిబాట



ముర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు తదితరులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. చిన్నారుల ఇళ్లకు నేరుగా వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ అంజలి, వివిధ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులున్నారు.

రాజాపూర్ పాఠశాలలో తరగతులు ప్రారంభం

కమాన్‌పూర్: రాజాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీప్రైమరీ తరగతులను ఎంఈవో విజయ్‌కుమార్ ప్రారంభించారు. సమగ్ర శిక్షలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా.. రాజాపూర్ పాఠశాల ఎంపికైంది.

ఫ్యాన్లు అందజేత



ఫ్యాన్లు అందజేస్తున్న మహేందర్‌గౌడ్

గోదావరిఖనిటౌన్: ఎస్‌ఆర్‌ఎం కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాచిడి మహేందర్‌గౌడ్ గురువారం స్థానిక జవహర్‌నగర్‌లోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం 18 సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు శివలాల్, సెక్రటరీ సత్యనారాయణగౌడ్, ఇనసంపల్లి వెంకన్న, డాక్టర్ భగవాన్‌రెడ్డి, అర్చకులు శశిధరాచార్యులు, ప్రధానోపాధ్యాయురాలు సుష్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే అభివృద్ధి కార్యక్రమాలు

ఎలిగేడు: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రవీణ్, న్యాతరి పోచాలు, కాంపల్లి బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సాగుపై అవగాహన

సుల్తానాబాద్ రూరల్: కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిలా తెలంగాణ వ్యవసాయ అనుబంధ శాఖలు సంయుక్తంగా కాట్నపల్లి గ్రామంలో వికసిత్ సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా వానాకాలం సాగుపై గురువారం రైతులకు ముందస్తు అవగాహన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మాంస పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ బిబార్ బుద్దె మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమ, డెయిరీఫాం, పౌల్ట్రీఫాం, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టి అధిక ఆదాయం పొందాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా రైతులు అవగాహన పెంపొందించుకొని లబ్ధి పొందాలన్నారు. శాస్త్రవేత్త నవ్య, ఏడీలు ఆదిరెడ్డి, శ్రీనాథ్, డాక్టర్ శంకర్, డాక్టర్ బసవరెడ్డి, బాలాజీ, పద్మ, ప్రశాంత్, స్వప్న పాల్గొన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుత 25వ డివిజన్‌లో కుక్కల బెడదను అరికట్టాలని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత డిమాండ్ చేశారు. గురువారం బల్దియా కమిషనర్ అరుణశ్రీకి వినతిపత్రాన్ని అందజేశారు. డివిజన్‌లోని వీధుల్లో ఓ చిన్నారి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుంపుగా వచ్చిన కుక్కలు దాడి చేయడానికి ప్రయత్నించే లోగా స్థానికులు గమనించి చెదరగొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సీసీ కెమెరాల్లో రికార్డు యిన ఫుటేజీలను కమిషనర్‌కు చూపించారు. తాగునీటిని సమయపాలన లేకుండా సరఫరా చేస్తున్నారన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

పెద్దపల్లి రూరల్: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాఘవాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో సెక్రటరీ స్వప్నరాణి మాట్లాడారు. చిన్న పిల్లలను పనుల్లో పెట్టొద్దన్నారు. శ్రీనివాస్, శరత్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: పట్టణంలోని జీరో పాయింట్ ప్రధాన రహదారి సమీపంలో ఇటీవల డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం కందకాలు తవ్వుతున్న క్రమంలో మిషన్ భగీరథ వాల్వుకు జేసీబీ తగిలి ధ్వంసమవడంతో తాగునీరు వృథాగా పోయింది. ఈ విషయమై సాక్షి దిన పత్రికలో ఈనెల 8న ప్రచురితమవగా.. భగీరథ సిబ్బంది స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టారు.



సాక్షి స్పందన



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో నాలాలో పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉండగా.. సాక్షిలో ప్రచురితమైంది. స్పందించిన రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలతో శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్ చెత్త తొలగించారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమావేశం



సమావేశంలో ఆర్జీ-3, ఏపీఏ జీఎం నాగేశ్వరరావు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో గుర్తింపు సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై ఆర్జీ–3, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావుతో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. సెక్యూరిటీ చెక్‌పోస్టుల్లో తలుపు, కిటికీలు లేనిచోట నూతన చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ, సివిల్ విభాగాల్లో ఆర్‌వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, పలు అంశాలపై చర్చించారు. స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు బి.సుదర్శనం, కాశీవిశ్వేశ్వరరావు, రాజేంద్రకుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారీ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి

రామగిరి: బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటంకం కలగకుండా భారీ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని కార్పొరేట్ ఉపరితల గనుల విభాగం జీఎం డి.వి.సూర్యనారాయణ రాజు, ఆర్జీ–3 జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. గురువారం జీఎం కార్యాలయంలో ఎల్‌అండ్‌టీ కంపెనీ ప్రతినిధులు, ఆర్జీ–1, 2, 3 ఏరియా ఇంజినీర్లు, మూడు ఏరియాల్లోని వివిధ గనుల ప్రాజెక్టు ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాస్ట్ క్యాప్, డిపో అగ్రిమెంట్లు, భారీ యంత్రాల పనితీరు, యంత్రాల విడిభాగాలు, మరమ్మతు లాంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఎల్‌అండ్‌టీ కంపెనీ ప్రతినిధులు బాలభాస్కర్, రవిచంద్రన్, ఆర్జీ–1, 2, 3 ఏరియా ఇంజినీర్లు డి.వి.రావు, ఎం.నర్సింహరావు, వై.విజయ శేఖరబాబు, వివిధ గనుల ప్రాజెక్టు ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల్లేని సింగరేణిగా తీర్చిదిద్దాలి

గోదావరిఖని: ప్రమాదాల్లేని సింగరేణిగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్ సూచించారు. గురువారం జీడీకే–1, 3 గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించేందుకు ప్రతీ ఒక్కరు కష్టించి పని చేయాలన్నారు. గని పిట్ ఇంజినీర్, వెంటిలేషన్ ఆఫీసర్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జి, సర్వే ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్జీ–1 అధికార ప్రతినిధిగా రవీందర్‌రెడ్డి

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా అధికార ప్రతినిధిగా ముప్పిడి రవీందర్‌రెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. గురువారం బాధ్యతలు స్వీకరించారు. పర్సనల్, పలు విభాగాల అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇక్కడ పర్సనల్ డీజీఎంగా పని చేసిన కిరణ్‌బాబును ఎస్టీపీపీకి బదిలీ చేశారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువత కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ కోరారు. గురువారం ఏరియాలోని జీవీటీసీలో సింగరేణి ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ టెక్‌మహీంద్ర సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించే ఉచిత శిక్షణకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 118 మంది దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 85 మంది యువతులు హాజరయ్యారు. కిమ్స్ ఫౌండేషన్ హెచ్‌ఆర్ మేనేజర్ ఇంటర్వ్యూలను జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

ఓదెల: గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పించాలని టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య సూచించారు. గురువారం కొలనూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఖైరున్నీసాతాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, బీజేపీ జిల్లా అధ్యక్షులను సన్మానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు విద్యార్థులకు మెరుగ్గా ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర అనిల్, నాయకులు గోపు మల్లారెడ్డి, పుల్ల సదయ్యగౌడ్, గీట్ల వేణు, దేవిడి రజనీకర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్

డివిజన్లలో స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో గురువారం డివిజన్లలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. 26, 28, 33 డివిజన్లతోపాటు ఇతర డివిజన్లలో ప్రధాన మురుగు నీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అశోక్‌నగర్ నీటి ట్యాంక్ ఏరియాల్లో తాగునీటి స్వచ్ఛతకు క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఇంటింటా చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేర్వేరుగా విభజించి ఇవ్వడం, రీసైక్లింగ్, ప్లాస్టిక్ నిషేధం, కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డివిజన్లలో అవగాహన కల్పించారు. ఎఫ్‌సీఐ రోడ్డులో ఉన్న వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన బాండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ పర్యవేక్షణలో వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీవీరామన్, డీఈలు షాభాజ్, జమీల్, ఏఈ తేజస్విని, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, మెప్మా సీవోలు ఊర్మిళ, శమంత, జూనియర్ అసిస్టెంట్ సరిత, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, శ్రీకాంత్, యూబీఐ బ్యాంక్ మేనేజర్ భీమేశ్ పాల్గొన్నారు.

సీనియర్ నాయకులను గుర్తించని కాంగ్రెస్

మంథని: నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాదా అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. గురువారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకొని ఈనాటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీతోపాటు అగ్ర వర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదని అన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా:
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాకేశ్ - 9676603963
రామగుండం : ప్రశాంత్ - 9652397696
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899